
నిర్మల్ అర్బన్ : నిర్మల్‌లో ప్రార్థనలు చేస్తున్న ముస్లింలు


ఇచ్చోడ : ఈద్గా మైదానంలో..

సారంగాపూర్ : ఈద్గా వద్ద..


భైంసాలో ఈద్గా వద్ద..

ఘనంగా ఈద్-ఉల్-ఫితర్

నమస్తే నెట్‌వర్క్, ఏప్రిల్ 11 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో ముస్లింలు గురువారం రంజాన్ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా వేకువజామునే ఈద్గాల వద్దకు చేరుకొని సామూహిక ప్రార్థనలు చేశారు. ఒకరినొకరు ఆలింగనం చేసుకొని, 'ఈద్-ముబారక్' అంటూ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో వేడుకల్లో మాజీ మంత్రి, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు జోగు రామన్న, ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకొని శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఎస్పీ గౌస్ ఆలం పాల్గొన్నారు. డీసీసీ మాజీ అధ్యక్షుడు సాజిద్ ఖాన్, కాంగ్రెస్ నియోజక వర్గ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్ రెడ్డి, మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ రంగినేని మనీష, డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐలు కే సత్యానారాయణ, ఏ అశోక్, ఫణీందర్, ఎస్ఐలు, కానిస్టేబుళ్లు శుభాకాంక్షలు తెలిపారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ఈద్‌గాం కాలనీలోని దర్గా వద్ద పట్టణంతో పాటు చుట్టు పక్కల గ్రామాల ముస్లింలు ప్రార్థనలు చేశారు. ఎస్పీ డాక్టర్ జానకీ షర్మిల బందోబస్తు పరిశీలించారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అలాగే ఆమ్ ఆద్మీ పార్టీ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షుడు సయ్యద్ హైదర్‌తో పాటు నాయకులు మైనార్టీ నాయకులకు శుభాకాంక్షలు తెలిపారు. నాయకులు వెంకటస్వామి, రంజిత్‌కుమార, ప్రభాకర్, నవీన్, లింగయ్య, రవీందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే జైనథ్, లేకర్‌వాడ, నిరాల, ఇచ్చోడ, సిరికొండ మండలాల్లో.., నార్నూర్ ఉమ్మడి మండలంలోని నార్నూర్, తాడిహత్నూర్, ఇలాయిస్‌నగర్, నాగల్‌కొండలో.., సారంగాపూర్ మండలంలోని జామ్, సారంగాపూర్, స్వర్ణ, చించోలి(బి), బీరవెల్లి, తాండ్ర(జే) తదితర గ్రామాల్లో.., దిలావర్‌పూర్, సోన్, కుంటాల మండలాల్లో.., తానూర్ మండల కేంద్రంతోపాటు, తానూర్, కోలూర్, జవుల(బి) గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. ఇక్కడ ఎస్ఐ లోకం సందీప్, ముథోల్‌లో ఎస్ఐ సాయికిరణ్ బందోబస్తు ఏర్పాటు చేశారు. బోథ్‌లో ఎమ్మెల్యే అనిల్ జాదవ్ ముస్లింలకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట ఎంపీపీ తుల శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల కన్వీనర్ నారాయణరెడ్డి, తాహెర్ బిన్ సలాం, సురేందర్ యాదవ్, రుక్మాణ్‌సింగ్, ఎలుక రాజు, డాక్టర్ స్వామి, ప్రవీణ్ తదితరులున్నారు. చిన్న పిల్లలతో ఎమ్మెల్యే సరదాగా సెల్ఫీలు తీసుకున్నారు. ఉట్నూర్‌లో ఎంపీపీ పంద్ర జైవంత్‌రావు, నాయకులు భరత్ చౌహాన్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు ధరణీ రాజేశ్, మాజీ సర్పంచ్ బొంత ఆశారెడ్డి, పలువురు నాయకులు పాల్గొన్నారు. డీఎస్పీ నాగేందర్‌గౌడ్, సీఐ మొగిళి, ఎస్ఐ మనోహర్ ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. సామాజిక కార్యకర్త మెస్రం కేశవ్‌రావు ముస్లింలకు ఈద్గా వద్ద జ్యూస్ అందించారు. అలాగే మండలంలోని దంతన్‌పెల్లి, బీర్సాయిపేట్, లక్కారం, హస్నాపూర్, శ్యాంపూర్, ఎక్స్‌రోడ్ గ్రామాల్లో ప్రార్థనలు నిర్వహించారు. నర్సాపూర్(జి) మండల కేంద్రంలో ఈద్గా వద్ద తాజా మాజీ సర్పంచ్ రామ్‌రెడ్డి, నాయకులు కొండ్ర రమేశ్, కాంగ్రెస్ మండల ప్రెసిడెంట్ ఇంద్రకరణ్‌రెడ్డి, ఉమామహేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. ఎస్ఐ హనుమాండ్లు బందోబస్తు ఏర్పాటు చేశారు. భైంసా పట్టణంలో వేడుకలు నిర్వహించారు. ముందుగా గడ్డెన్నవాగు ప్రాజెక్టు సమీపంలోని ఈద్గా వద్ద ప్రార్థనలు చేశారు. మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్, నాయకులు తదితరులు పాల్గొన్నారు. కుభీర్ మండల కేంద్రంతో పాటు పార్డి(బీ), మౌలానానగర్, జాంగాం, లింగి తదితర గ్రామాల్లో వైస్ ఎంపీపీ మోహియొద్దీన్, జంగాం మాజీ సర్పంచ్ ముజాహిద్‌ఖాన్, రఫీక్, రహూఫ్, అప్సర్ తదితరులు పాల్గొన్నారు. ఖానాపూర్ ప్రభుత్వ జూనియర్ కళాశాల పక్కన ఈద్గా వద్ద నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్, ప్రజా ప్రతినిధులు ముస్లింలకు శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపల్ చైర్మన్ రాజురా సత్యం, కౌన్సిలర్లు, రాజకీయ పార్టీల నాయకులు, ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు. సీఐ సదారావు ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. అలాగే మండలంలోని దిలావర్‌పూర్, సూర్జాపూర్, మస్కాపూర్, రాజురా గ్రామాల్లో మైనార్టీ నాయకులు పాల్గొన్నారు. పెంబి మండల కేంద్రంలోని ఈద్గ వద్ద బీఆర్ఎస్ నాయకులు శుభాకాంక్షలు తెలిపారు. మండలాధ్యక్షుడు సల్లా నరేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ పూర్ణచందర్ గౌడ్, నాయకులు గాండ్ల శంకర్, సుతారి మహేందర్, కో-ఆప్షన్ మతీన్, ఇస్మాయిల్, హైమద్ అలీ, పాషా, ఖాసీం, షమీ తదితరులు పాల్గొన్నారు. తాంసి, తలమడుగు మండలాల్లో వైస్ ఎంపీపీ ముచ్చ రేఖ రఘు, బీఆర్ఎస్ నాయకులు కీర్తి అరుణ్‌కుమార్, లక్ష్మీపతి, అభిరామ్ రెడ్డి, కేదారేశ్వర్ రెడ్డి, మాజీ సర్పంచ్ స్వప్న ప్రకాశ్, అండె అశోక్, కార్యకర్తలు పాల్గొన్నారు. భీంపూర్ మండలంలోని గోనా, ధనోరా, అర్లి(టీ), కరంజి(టీ), నిపాని, పిప్పల్‌కోటి గ్రామాల్లో పెద్దలు జహూర్ అహ్మద్, మతీన్‌పటేల్, బాదర్, కరీం, రహూఫ్ పాల్గొన్నారు. ఇంద్రవెల్లి మండల కేంద్రంతోపాటు, హీరాపూర్, కెస్లాగూడ(ఎం), ముత్నూర్, ధనోరా(బీ), ధనోరా(కే), శంకర్‌గూడ, గలియాబాయితాండ గ్రామాల్లో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, బీఆర్ఎస్ ఖానాపూర్ నియోజకవర్గ ఇన్‌చార్జి భూక్యా జాన్సన్ నాయక్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం నాయకులు మహ్మద్ అబ్దుల్ అంజద్, ఎండీ మసూద్, షేక్ సుఫియాన్, జిలానీబేగ్, జునైద్, జహీర్, ఆరిఫ్, యాకుబ్‌బేగ్, రహీం, అజీజ్‌భాయ్, యూసుబ్‌బేగ్, నవాబ్‌బేగ్, ఖదీర్‌భాయ్ తదితరులు పాల్గొన్నారు. ఉట్నూర్ సీఐ సైదారావ్‌తోపాటు ఎస్ఐ సునీల్ బందోబస్తుత నిర్వహించారు. లక్ష్మణచాంద, మునిపెల్లిలో జడ్పీటీసీ ఓస రాజేశ్వర్ శుభాకాంక్షలు తెలిపారు. కో-ఆప్షన్ సభ్యుడు సిరాజొద్దీన్, మాజీ కో-ఆప్షన్ సభ్యుడు జహీరొద్దీన్ తదితరులు పాల్గొన్నారు. కడెం మండలకేంద్రంతో పాటు, బెల్లాల్, మద్దిపడగ, ఎలగడప, మాసాయిపేట, లింగాపూర్ తదితర గ్రామాల్లో వేడుకలు నిర్వహించారు. అలాగే దస్తురాబాద్ మండల కేంద్రంతో పాటు రేవోజిపేట, మున్యాలలో ఘనంగా నిర్వహించారు. దర్గాల వద్ద ప్రార్థనలు చేశారు.

కుంటాల : ఓలాలోని ఈద్గా వద్ద..

కుభీర్ : ఆలింగనం చేసుకుంటున్న ముస్లింలు

పెంబి : పాల్గొన్న బీఆర్ఎస్ నాయకులు

ఇంద్రవెల్లి : శుభాకాంక్షలు తెలుపుతున్న భూక్యా జాన్సన్‌నాయక్

తైక్వాండో అసోసియేషన్ ఎన్నిక

కార్యవర్గాన్ని సన్మానిస్తున్న సభ్యులు

ఎదులాపురం, ఏప్రిల్ 11 : జిల్లా సహా తైక్వాండో అసోసియేషన్ ఆఫ్ ఆదిలాబాద్ అధ్యక్షుడిగా అన్నారపు వీరేశ్ ఏకగ్రీవకంగా ఎన్నికయ్యారు. జిల్లా కేంద్రంలోని ఇందిరా ప్రియదర్శిని స్టేడియంలో గురువారం నిర్వహించిన సర్వసభ్య సమావేశం అనంతరం ఎన్నికలు నిర్వహించారు. పరిశీలకుడిగా రాష్ట్ర తైక్వాండో అసోసియేషన్ నుంచి సంతోష్, ఎన్నికల అధికారిగా ఏ కృష్ణ ప్రసాద్, కమిటీ చైర్మన్‌గా జీ వెంకటస్వామి, జిల్లా ఒలింపిక్ సంఘం కన్వీనర్ పార్థసారథి ఆధ్వర్యంలో ఎన్నికలు నిర్వహించారు. ఈ మేరకు ప్రధాన కార్యదర్శిగా శృతి, కోశాధికారిగా మాదవిలతను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం సభ్యులను ఘనంగా సన్మానించారు. జిల్లా కబడ్డీ సంఘం ప్రధాన కార్యదర్శి రాష్ట్ర పాల్, జిల్లా హ్యాండ్‌బాల్ సంఘం కార్యదర్శి హరిచరణ్, పేట సంఘం నాయకులు స్వామి, దయానందరెడ్డి, గుండి మహేశ్ ఉన్నారు.

నేడు బీఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనం

తాంసి(తలమడుగు)/భీంపూర్, ఏప్రిల్ 11 : తలమడుగు మండలంలోని రుయ్యాడి గ్రామంలో శుక్రవారం తాంసి, తలమడుగు, భీంపూర్ మండలాల బీఆర్ఎస్ కార్యకర్తల ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం నిర్వహించనున్నట్లు పార్టీ జిల్లా నాయకులు కేదారేశ్వర రెడ్డి తెలిపారు. స్థానిక హుస్సేన్ ఫంక్షన్ హాల్‌లో మధ్యాహ్నం 2 గంటలకు కార్యక్రమం ఉటుందని పేర్కొన్నారు. ఆత్మీయ సమ్మేళనానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్, బీఆర్ఎస్ పార్టీ ఆదిలాబాద్ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి జోగు రామన్న, ఆదిలాబాద్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు హాజరుకానున్నట్లు తెలిపారు. కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

గోధుమ పిండి వాహనం పట్టివేత

నిర్మల్ అర్బన్, ఏప్రిల్ 11 : నిర్మల్ పట్టణంలోని బస్టాండ్ ఏరియా మార్కెట్ ప్రాంతంలో గురువారం మహారాష్ట్ర నుంచి తీసుకువచ్చిన ఆశీర్వాద్ కంపెనీ బ్రాండ్ గోధుమ పిండి వాహనాన్ని వ్యాపారులు అడ్డుకున్నారు. వాహనాన్ని తనిఖీ చేయగా, రాష్ట్రంలో అమ్మకానికి అనుమతి లేని పిండి ప్యాకెట్లు లభించాయి. స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా, వాహనాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. పట్టణ సీఐ అనిల్ కుమార్‌ను వివరణ కోరగా, వాహనాన్ని తదుపరి చర్యలు నిమిత్తం సీటీవో అధికారులకు అప్పగిస్తామని తెలిపారు.

విద్యుదాఘాతంతో ఎద్దు మృతి

భైంసాటౌన్, ఏప్రిల్ 11 : మండలంలోని కామోల్ గ్రామం చిన్నారెడ్డికి చెందిన ఎద్దు విద్యుదాఘాతంతో గురువారం మృతి చెందింది. పొలంలో ట్రాన్స్‌ఫార్మర్ వద్ద ఎద్దు గడ్డి మేస్తుండగా ఎర్త్ వచ్చి అక్కడికక్కడే చనిపోయింది. కాగా, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యంతోనే ప్రమాదాలు జరుగుతున్నాయని అక్కడి రైతులు ఆరోపించారు. ఎద్దు విలువ రూ.60 వేలు ఉంటుందని, ప్రభుత్వం ఆదుకోవాలని బాధిత రైతు కోరారు.

మక్క పంట పరిశీలన

భైంసాటౌన్, ఏప్రిల్ 11 : కుంసర గ్రామానికి చెందిన మెడిపెల్లి సాయన్న, మెడిపెల్లి దేవెంధర్ రైతుల మక్క పంట బుధవారం విద్యుత్ ప్రమాదంలో కాలిపోయింది. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే రామారావు పటేల్ గురువారం బాధిత రైతులతో కలిసి కాలిపోయిన మక్క పంటను పరిశీలించారు. ఉన్నతాధికారులతో మాట్లాడి, ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారం అందేలా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఆయన వెంట నాయకులు సోలంకి భీంరావు, తదితరులు ఉన్నారు.

సందర్శించి.. విజ్ఞానం పొందిం

కరీంనగర్ పాల ఉత్పత్తి కేంద్రాన్ని పరిశీలిస్తున్న విద్యార్థులు

దస్తురాబాద్, ఏప్రిల్ 11 : పీఎం శ్రీ విద్యా వైజ్ఞానిక యాత్రలో భాగంగా మండల కేంద్రంలోని కేజీబీవీ విద్యార్థులు గురువారం కరీంనగర్‌లోని కరీంనగర్ పాల ఉత్పత్తి కేంద్రం, మానేర్ డ్యాం, ఉజ్వల పార్కును క్షేత్రస్థాయిలో సందర్శించారు. సైన్స్‌పై అవగాహన పెంచేందుకు కరీంనగర్ పాల ఉత్పత్తి కేంద్రాన్ని, మానేర్ డ్యాంను సందర్శించినట్లు ఎస్‌వో తిరుమల తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఈటీ రాధ, ఉపాధ్యాయులు సులోచన, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అధికారికంగా నిర్వహించాలి

దస్తురాబాద్, ఏప్రిల్ 11 : అంబేద్కర్ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని మాల మహానాడు సంఘం మండలాధ్యక్షుడు పంబాల రాజేందర్ డిమాండ్ చేశారు. మండలంలోని మున్యాల గ్రామంలో గురువారం ఆయన మాట్లాడారు. ఈ నెల 14న ప్రతి గ్రామంలో ఘనంగా అంబేద్కర్ జయంతిని నిర్వహించాలని పిలుపునిచ్చారు.

16న రెండు కమిటీల ఎన్నికలు

ఇంద్రవెల్లి, ఏప్రిల్ 11 : ఇంద్రాదేవి ఆలయ కమిటీతో పాటు అమరవీరుల స్తూపం(ఇంద్రవెల్లి రగల్ జెండా) నూతన కమిటీలను ఈ నెల 16న ఎన్నుకోనున్నట్లు తుడుందెబ్బ జిల్లా అధ్యక్షుడు పుర్కా బాపురావ్ తెలిపారు. మండల కేంద్రంలోని ఇంద్రాదేవి ఆలయ ఆవరణలో గురువారం నాలుగు రాయి సెంటర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. రాయిసెంటర్ల సార్ మేడిలతోపాటు గ్రామాల పెద్దల సమక్షంలో ఇంద్రాదేవి ఆలయ అభివృద్ధితోపాటు, 20న నిర్వహించే అమరవీరుల సంస్మరణ దినోత్సవ వేడకులు, మండల కేంద్రంలో ఏర్పాటు చేసే కుమ్రం భీం విగ్రహం గురించి చర్చించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసీ గిరిజన పెద్దలు మడావి ఇంద్రుపటేల్, మెస్రం వెంకట్‌రావ్‌పటేల్, మెస్రం చిన్నుపటేల్, కోట్నాక్ దేవ్‌షావ్, తొడసం నాగోరావ్, కుడిమేత గోధ్రు, కనక తులి సీరాం, చాహకటి నాగోరావ్, జుగ్నాక్ భరత్ పాల్గొన్నారు.

ఇద్దరిపై కత్తుల దాడి

ఎదులాపురం, ఏప్రిల్ 11 : ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో రంజాన్ పండగ పూట కత్తిపోట్లు ఘటన కలకలం రేపింది. వన్‌టౌన్ సీఐ కే సత్యనారాయణ తెలిపిన వివరాల ప్రకారం.. వ్యాపారం చేస్తున్న కొందరు యువకుల మధ్య రూ.40 వేల విషయంలో గురువారం సాయంత్రం గొడవ జరిగింది. ఓల్డ్ బస్టాండ్ సమీపంలో ముజాహిద్, షాహిద్‌పై అదే వర్గానికి చెందిన ముగ్గురు యువకులు కత్తులతో దాడి చేశారు. రిమ్స్‌లో చికిత్స పొందుతున్న ఇద్దరి నుంచి డీఎస్పీ ఎల్ జీవన్ రెడ్డి, సీఐ వివరాలు తెలుసుకున్నారు. వారి ఫిర్యాదు మేరకు ఫజ్జుతో పాటు మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. కాగా, ప్రస్తుతం వారు పరారీలో ఉన్నట్లు సీఐ వివరించారు.

ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలి

- నిర్మల్ డీఆర్డీవో విజయలక్ష్మి
- నందన్ గ్రామంలో ఉపాధి పనుల పరిశీలన

నర్సాపూర్(జి), ఏప్రిల్ 11 : ఉపాధి కూలీలు జాగ్రత్తలు తీసుకోవాలని డీఆర్డీవో విజయలక్ష్మి సూచించారు. మండలంలోని నందన్ గ్రామంలో గురువారం ఉపాధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కూలీలకు పలు సూచనలు చేశారు. ఉదయం 10 గంటలకు కూలీపని పూర్తి చేసుకోవాలని సూచించారు. ఎండ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం నర్సరీ డ్రాగన్ ఫ్రూట్ మొక్కలను పరిశీలించారు. మొక్కలు ఎండిపోకుండా జాగ్రత్తలు తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఏపీవో సుగుణ, టీఏలు రవీందర్, సతీశ్, ఫీల్డ్ అసిస్టెంట్ భూమేశ్ పాల్గొన్నారు.

నర్సరీని పరిశీలిస్తున్న డీఆర్డీవో విజయలక్ష్మి

ఉత్తమ కథా రచయితగా ఎంపిక

తల్లెల కీర్తి

జైనథ్, ఏప్రిల్ 11 : తెలంగాణ సారస్వత పరిషత్ ఆధ్వర్యంలో ఉభయ తెలుగు రాష్ట్రాల విద్యార్థులకు నిర్వహించిన కథల పోటీల్లో మండలంలోని లక్ష్మీపూర్ ఉన్నత పాఠశాల విద్యార్థిని తల్లెల కీర్తి రాసిన కథ ఉత్తమ కథగా ఎంపికైంది. 61 మంది విద్యార్థులు రాసిన కథలు రాగా, 31 కథలను న్యాయ నిర్ణేతలు ఎంపిక చేశారు. అందులో తల్లెల కీర్తి రాసిన 'రాము-సోము' కథ ఎంపికైంది. ఈ కథలను తెలంగాణ సారస్వత పరిషత్ పుస్తక రూపంలో ముద్రించనున్నారు. కాగా, మే నెల చివరి వారంలో హైదరాబాద్‌లో ఈ పుస్తకావిష్కరణతోపాటు, విద్యార్థులకు బహుమతులు, సన్మానించనున్నారు. ఈ విద్యార్థినిని ప్రధానోపాధ్యాయులు పోరెడ్డి అశోక్, ఉపాధ్యాయులు, గ్రామస్తులు అభినందించారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

FINANCIAL SERVICES

★రుణాలు, వ్యక్తిగత, వ్యవసాయ, వ్యాపార రుణం, అతి తక్కువ వడ్డీ రేటుతో, సిబిల్ అవసరం లేదు! NPA కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. ఏజెంట్స్ కావలెను. నోవా ఫైనాన్స్. ఫోన్: 7696660523.
NT-311979_All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన

నమస్తే తెలంగాణ

క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం

4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే

ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే

3+1 స్కీం కలదు

ప్రకటనల విభాగం...

GST 5% వర్తించును

మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679

నిర్మల్: 91827 77671, 91827 77677

ఘనంగా పూలే జయంతి

ఎదులాపురం/బోథ్/నిర్మల్ టౌన్/నిర్మల్ అర్బన్/ముథోల్/తానూర్/తాంసి(తలమడుగు)/ఉట్నూర్ రూరల్/కడెం/భైంసా, ఏప్రిల్ 11 : ఆదిలాబాద్, నిర్మల్ జిల్లాల్లో గురువారం మహాత్మా జ్యోతిరావు పూలే 197వ జయంతి వేడకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన విగ్రహాలకు ఆయా చోట్ల నాయకులు పూలమాలలు వేసి, నివాళులర్పించారు. ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్సీ కార్పొరేషన్ సముదాయంలో నిర్వహించిన కార్యక్రమంలో టీఎస్ఎఫ్ అధ్యక్షుడు బీ రాహుల్, ఉపాధ్యక్షుడు సంతోష్, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, సీపీఎం పార్టీ జిల్లా కార్యదర్శి దర్శనాల మల్లేశ్, కార్యవర్గ సభ్యులు అన్నమొల్ల కిరణ్, పూసం సచిన్, సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు బొజ్జ ఆశన్న, ఉపాధ్యక్షుడు అగ్గిమల్ల స్వామి, నాయకులు కే ఆశన్న, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్, జిల్లా నాయకులు అంబడి నరేందర్, కృష్ణ, మురళి, రాజశేఖర్, రమేశ్, రఘు, శ్రీకాంత్, ఆర్యన్, మాదిగా జేఏసీ జిల్లా అధ్యక్షుడు మల్యాల మనోజ్, ఉమ్మడి జిల్లా చైర్మన్ మోతె బారిక్‌రావు, రాష్ట్ర ఉపాధ్యక్షుడు నక్కరాందాస్, కోశాధికారి లింగంపల్లి ప్రసన్నకుమార్, అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి అధ్యక్షుడు అల్లూరి భూమన్న, కార్యనిర్వహణ అధ్యక్షుడు నల్లంటి నవీన్, గౌరవ అధ్యక్షుడు చందాల రాజన్న, ప్రధాన కార్యదర్శి దర్శనాల నగేశ్, నాయకులు కొల్లూరి శంకర్ తదితరులు ఉన్నారు. బోథ్ మండలంలోని సొనాల, పొచ్చెర, బోథ్‌లో నిర్వహించిన కార్యక్రమాల్లో ఆత్మ చైర్మన్ ఎం సుభాష్, వెంకటరమణాగౌడ్, ప్రవీణ్, రమణ, నారాయణ, దాస్, మోహన్, సొనాలలో ఆడె గజేందర్, గాజుల పోతన్న, బొడ్డు గంగారెడ్డి, ప్రపుల్ రెడ్డి, రమేశ్, పోతారెడ్డి, తదితరులు పాల్గొన్నారు. నిర్మల్ కలెక్టరేట్‌లో జిల్లా బీసీ సంక్షేమ శాఖ అధికారి రాజేశ్వర్ గౌడ్ ఆధ్వర్యంలో అధికారులు సుజన్, గంగాధర్, భాగ్యలక్ష్మి, రమేశ్, యోగేశ్ తదితరులు పాల్గొన్నారు. టీఎన్జీవో సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్, నాయకులు రవికుమార్, మోహన్‌రెడ్డి, శ్రీనివాస్, అరుణ్‌కుమార్, సాయి, గంగాధర్, అశోక్, సుధాకర్, రాజన్న, రాములు, కిషన్ తదితరులున్నారు. అలాగే అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో, పట్టణంలో ఎంజేపీ బాలికల గురుకులంలో నిర్వహించారు. ప్రిన్సిపాల్ మోహన్, నాయకులు రంజిత్, వెంకటస్వామి, లింగయ్య తదితరులున్నారు. అలాగే సీఐటీయూ, బీజేపీ, విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేడుకల్లో నాయకులు సంతోష్, శేఖర్, రాజు, కార్తిక్, అయ్యన్న గారి రాజేందర్, మల్లేశ్, రాకేశ్, దిలీప్ తదితరులున్నారు. పట్టణంలోని మహాత్మా జ్యోతిబా పూలే పాఠశాలలో నిర్వహించిన వేడుకల్లో ప్రిన్సిపాల్ సంతోష్, అధ్యాపకులు నారాయణ, నాగరాజు, లావణ్య తదితరులున్నారు. బీసీ సంఘం ఆధ్వర్యంలో జిల్లా గౌరవ అధ్యక్షుడు కృష్ణం రాజు, అధ్యక్షుడు ఎంబడి చంద్రశేఖర్, కో కన్వీనర్లు రమేశ్, కత్రోజు అశోక్ చారి, కిషన్, మార్కుంటి జీవన్, నరేశ్ తదితరులున్నారు. ముథోల్‌లో నిర్వహించిన వేడుకల్లో మాజీ సర్పంచ్ రాజేందర్, మాజీ ఎంపీటీసీ పోతన్న యాదవ్, బీజేపీ మండల ఇన్‌చార్జి తాటివార్ రమేశ్, నాయకులు విశ్వంబర్, వందేమాతరం, గంగాధర్ పాల్గొన్నారు. తానూర్ మండల కేంద్రంలో భారతీయ బౌద్ధ మహాసభ మండలాధ్యక్షుడు సూర్యకాంత్‌పవార్, నాయకులు పవార్ భీమ్‌రావు, భగవాన్, దీపక్, పవార్ సాయినాథ్, అంబాదాస్ పవార్, సోన్‌కాంబ్లే గౌతం, భద్రే సాయినాథ్, సంజయ్ పవార్, సాహెబ్‌రావు, అధ్యక్షుడు బొనకంటి సుభాష్, నాయకులు అర్జన్న, పురుషోత్తం, స్వామిదాస్, గణేష్, ఆనంద్‌బాబు, వెంకటేష్, ప్రశాంత్, లింగవ్వ, భూమక్క, పుష్పలత, తదితరులు పాల్గొన్నారు. కడెం మండలకేంద్రంలో ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు సునారికారి రాజేశ్, మాజీ సర్పంచ్ చిట్యాల చిన్నయ్య, అంబేద్కర్ సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు ఆర్ల రమేశ్, న్యాయవాది పసుల రాజలింగం, దుర్గం లింగన్న, భూక్యా రమేశ్, తదితరులున్నారు. భైంసా పట్టణంలోని రాహుల్‌నగర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రసన్నజిత్ హెమ్లె, రాహుల్, గణేశ్ తదితరులున్నారు.


బోథ్ : పొచ్చెరలో..


నిర్మల్ టౌన్ : టీఎజ్జీవో కార్యాలయంలో..

ఎదులాపురం : నివాళులర్పిస్తున్న అంబేద్కర్ సంఘాల ఐక్య పోరాట సమితి నాయకులు

అకాల వర్షం.. రైతన్నకు నష్టం

తాంసి, ఏప్రిల్ 11 : మండలంలో అకాల వర్షం.. అన్నదాతను ఆగమాగం చేసింది. ఊహించని విధంగా బుధవారం రాత్రి ఈదురు గాలులతో కూడిన వర్షం కడగండ్లు మిగిల్చింది. ఇప్పటికే కోసిన ధాన్యం కల్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో ఉండగా, తడిసింది. పలు గ్రామాల్లో జొన్న పంట నేలకొరిగింది. మరికొన్ని చోట్ల మిరప రైతులు ఇబ్బందులు పడ్డారు. మామిడికాయలు రాలిపోయాయి. అధికారులు సర్వే చేపట్టి, రాష్ట్ర ప్రభుత్వం నుచి పరిహారం అందించేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు.

భీంపూర్, ఏప్రిల్ 11 : మండలంలో గురువారం తెల్లవారుజామున గాలివానతో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది. జందాపూర్ వద్ద స్తంభాలు నెలకొరిగాయి. ఆ వైపు ఉన్న 33 కేవీ లైన్ పరిధి గ్రామాలకు కరెంటు కష్టాలు ఎదురయ్యాయి. ఏఈ శ్రావణ్‌కుమార్, సిబ్బంది అనిల్, రమేశ్ టెక్నికల్ సిబ్బందితో కలిసి మరమ్మతులు చేపట్టారు. అకాల వర్షంతో జొన్న తదితర పంటలకు నష్టంవాటిల్లింది.

తాంసి : పొన్నారిలో వర్షానికి నేలకొరిగిన జొన్న పంటను చూస్తున్న రైతు

వైద్యులు అందుబాటులో ఉండాలి

ఇచ్చోడ, ఏప్రిల్ 11 : పీహెచ్‌సీలో వైద్యులు అందుబాటులో ఉండి, ప్రజలకు వైద్యం అందించాలని ఆదిలాబాద్ డీఎంహెచ్‌వో రాథోడ్ నరేందర్ సూచించారు. ఇచ్చోడ పీహెచ్‌సీని గురువారం ఆయన సందర్శించారు. మంగళవారం నిండు గర్భిణి విమలాబాయి మృతి చెందగా, ఆయన విచారణ చేపట్టినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డాక్టర్ సాగర్ సెలవులో ఉన్నారని తెలిపారు. ఉదయం విమలాబాయి వచ్చినప్పుడు స్టాఫ్